కోవిడ్-19 వ్యాక్సిన్

# వాస్తవాలు తెలుసుకోండి.

## బూస్టర్ మోతాదులు

ఇప్పుడు ఈ వయస్సుల వారికి లభ్యం
5+



### కోవిడ్-19 వ్యాక్సిన్లు చాలా ప్రభావవంతమైనవి

కోవిడ్-19 వ్యాక్సిన్లు చాలా ప్రభావవంతమైనవి. మీరు పూర్తిగా వ్యాక్సిన్ వేయించుకుంటే, మీరు కోవిడ్-19 సంక్రమణ బారిన పడే మరియు ప్రియమైనవారికి వ్యాప్తి చేసే అవకాశం తక్కువ. ఒకవేళ మీరు సంక్రమణకు గురైనా, మీరు ప్రమాదకరంగా అనారోగ్యం పాలుకాకుండా వాక్సిన్ నివారిస్తుంది.

### బూస్టర్లు సురక్షితమైనవి

కోవిడ్-19 బూస్టర్లలో అసలు వాక్సిన్లలలో ఉన్న పదార్థాలే ఉన్నాయి, ఇవి లక్షలాది ప్రజలలో సురక్షితమైనవని రుజువు చేయబడ్డాయి. స్వల్ప పార్శ్వప్రభావాలు సాధారణమే. తీవ్రమైన పార్శ్వప్రభావాలు చాలా అరుదు.





### బూస్టర్లు మీరు సురక్షితంగా ఉండేలా సహాయపడతాయి

బూస్టర్లు అంటే మీరు కోవిడ్-19 సోకకుండా సురక్షితంగా ఉండటానికి సహాయపడగలిగేందుకు మీరు పూర్తిగా వాక్సిను తీసుకున్న కొద్ది నెలల తర్వాత మీరు పొందే మోతాదులు.



అనేక వాక్సిన్లకు బూస్టర్లు సాధారణం. ఉదాహరణకు, పెద్దలలో టిటానస్ వాక్సిన్లకు ప్రతి 10 సంవత్సరాలకు బూస్టర్లు అవసరం.

కొన్ని వాక్సిన్ల విషయంలో కాలక్రమేణా వ్యక్తికి రక్షణ తగ్గుతుంది మరియు వారు సురక్షితంగా ఉండటానికి బూస్టర్లు సహాయపడతాయి. కోవిడ్-19 బూస్టర్ అదే విధానంలో పని చేస్తుంది.

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

మరింత సమాచారం కోసం: cdc.gov/coronavirus

# బూస్టర్ ఎవరు పొందగలరు

బూస్టర్లు ప్రతి ఒక్కరికీ అదనపు రక్షణ ఇస్తాయి, కానీ కోవిడ్-19 సోకే లేదా తీవ్ర అనారోగ్యం పాలయ్యే అధిక ప్రమాదావకాశం ఉన్న ఆరోగ్య పరిస్థితులు, ఉద్యోగాలు లేదా జీవించే పరిస్థితులు ఉన్న వ్యక్తులకు ప్రత్యేకించి ఇవి చాలా ముఖ్యమైనవి.

మీ వలస స్థితి లేదా మీకు వైద్య బీమా ఉందా అనేదానితో సంబంధం లేకుండా వ్యాక్సిన్లు ప్రతి ఒక్కరికీ ఉచితం.



## మరింత రక్షణ పొందండి

మీ కుటుంబాన్ని, మీ సముదాయాన్ని మరియు మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి అత్యుత్తమ మార్గం పూర్తిగా వ్యాక్సిన్ వేయించుకోవడమే. బూస్టర్లు మరింత రక్షణ అందిస్తాయి. మీరు ఆనారోగ్యంగా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరినీ సురక్షితంగా ఉంచడానికి మాస్క్ ధరించండి, సామాజిక దూరం పాటించండి మరియు ఇంట్లో ఉండండి.

బూస్టర్ల గురించి మీకు ప్రశ్నలు ఉంటే మీ డాక్టరు, ఫార్మాసిస్ట్ లేదా మరొక ఆరోగ్య వృత్తి నిపుణుడిని సంప్రదించండి.

## మిమ్మల్ని మీరు రక్షించుకోండి.
## మీ సముదాయాన్ని రక్షించండి.
## వ్యాక్సిన్ తీసుకోండి.

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

మరింత సమాచారం కోసం: cdc.gov/coronavirus